18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు : 10

## ప్రజలకు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కేసిఆర్ ఇచ్చిన లక్ష రూపాయలు ఎట్లాగో వస్తాయి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఎక్కడ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి



కందుకూర్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 23 ): ఆడ బిడ్డల పెండ్లిళ్లకు ఆసరాగా నిలవ డానికి కేసిఆర్ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాన్ని తీసుకవచ్చారని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

## ప్రజలు రోగాలతో మృతి చెందినా మున్సిపల్ అధికారులు స్పందించరా



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):మురుగు కాలువలు, చెత్తాచెదారాలతో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి అనారోగ్యాలతో ప్రజలు మృతి చెందిన మున్సిపల్ అధికారులు స్పందించరా అని మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలోని వాదీ ఏ ముస్తఫా బస్తిలో డెంగ్యూ బారిన పడి అక్క,తమ్ముడు మృతి చెందిన,యువకుడు డెంగ్యు తో చికిత్స పొందుతున్న మున్సిపాలిటి అధికారులు కానీ వైద్య విభాగం అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడడం లేదం టున్నారు.గత నెలలో కర్ణాటక బీదర్ కు చెందిన యూసుఫ్ షా జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వాది ఏ ముస్తఫా బస్తీలో నివాసం ఉంటున్నారు.కుమార్తె షాజియా షా, కుమారుడు మహ్మద్ అజాన్ షాలు గత నెలలో పది రోజుల నుంచి జ్వరంతో బాధ పడి.రక్త కణాలు తగ్గిపోవడంతో బాలిక మృతి చెందింది మిగతా 2లో

## వికారాబాద్ మున్సిపల్‌లో

# లక్షల్లో స్కామ్...?

- గత ఆగస్టు 15 నాడు కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ
- కార్మికుల ఉన్నది 177 మంది
- పంపిణీ చేసింది 290 మందికి
- వాటికి అయిన ఖర్చు ఏకంగా 27,51,087
- ఇందులో దాదాపు 10 లక్షల పైగా స్కామ్ జరిగినట్లు ఆరోపణలు
- కలెక్టర్ ప్రతీక్ జైన్ విచారణతో బయటపడనున్న నిజాలు
- అవినీతికి పాల్పడిన అధికారులు, పాలకుల గుండెల్లో గుబులు




వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): వికారాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు గొప్పలు చెబుతున్నారు. వాస్తవానికి చూస్తే ఇందుకు బిన్నంగా మున్సిపల్ పాలన కనిపిస్తుంది. అభివృద్ధి చేసేది దేవుడు ఎరుగు.. కాని ఉన్న నిధులే అధికారులు, ప్రజా ప్రతినిధులు పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మిగతా 3లో



## కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిపై

# కబ్జాదారుల కన్ను

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి కబ్జా చేసిన రియల్టర్‌లు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు కన్నేశారు. సర్వేనెంబర్ 626/1, 626/2 లో మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అయితే ఈ భూమిలోకి ప్రవేటు వ్యక్తులు ప్రవేశించారని ఫిర్యాదు రావడంతో ఎమ్మార్వో రవీందర్ దత్తు ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు అక్కడ ప్రభుత్వం స్థలం బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలం బోర్డును అక్రమాలకులు రాత్రికి రాత్రి తొలగించి వేశారు. బోర్డును తొలగించడమే కాకుండా అందులో పెద్ద పెద్ద యంత్రాలను పెట్టి పెద్ద పెద్ద గుట్టలను తొలగిస్తున్నారు అక్రమార్కులు. పెద్ద గుట్టలకు మందు గుండ్ల సామాగ్రితో వాటిని పేలుస్తున్నారు. రాత్రివేళలో బండరాళ్లను పేల్చడంతో భారీ శబ్దాలకు స్థానిక ప్రజలు ఉలిక్కి పడి భయభ్రాంతులకు గురవుతున్నారు. మందు గుండ్లు పెట్టిన ఇటాచ్చి ,జెసిబి యంత్రాలతో చదును చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిగతా 2లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

ఎంపీడీవోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎంపిడిఓ లకు ఆదేశించారు. మిగతా 3లో

## కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిపై

# కబ్జాదారుల కన్ను







**మొదటిపేజీ తరువాయి...** ఇక్కడ ఎకరం భూమి దాదాపు 10 కోట్లలకు పైనే ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో గత ప్రభుత్వానికి కబ్జాపై అనేకమార్లు ఫిర్యాదులు చేసిన ఎవరు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోయి ప్రభుత్వ భూములపై పడిమేస్తున్నారని అక్రమార్కుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ స్థలంలో జెసిబి యంత్రాలతో చదును చేయిస్తున్న అనంతయ్య, భీమ్రావులపై శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని ఎమ్మార్వో రవీందర్ దత్ పేర్కొన్నారు. కబ్జాకు ప్రయత్నించిన వ్యక్తుల వద్ద ఎలాంటి పత్రాలు ఉన్నాయని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ భూమి ప్రభుత్వ భూమిగానే గుర్తించామని ఎమ్మార్వో రవీందర్ దత్ అన్నారు. శంషాబాద్ పరిధిలో ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అన్నారు. ప్రభుత్వ భూమి అన్యక్రాంతంగా కాపాడాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

# ఏఎమ్‌సి పాలకవర్గంలో స్థానం లేకపోవడంపై కాంగ్రెస్ సీనియర్ల గుర్రు..!

**▶▶ 4మండలాల రైతుల ప్రయోజనార్ధం ఆమనగల్లు మార్కెట్‌కమిటీలో 11మంది డైరెక్టర్లు ▶▶ దశాబ్దాలుగాపార్టీనే నమ్ముకొని కష్టపడ్డ తమను కాదని డైరెక్టర్లుగా కొత్తవారికి అవకాశమిచ్చారంటూ పెదవి విరుస్తున్న సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు**

**▶▶ పాలకవర్గ ఎంపికలో ఎమ్మెల్యే కసిరెడ్డి పునరాలోచించకపోతే కాంగ్రెస్‌నే వీడుతామంటూ ఆల్టిమేటం**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల రైతుల ప్రయోజనార్ధం ఏర్పాటుచేయనున్న ఆమనగల్లు మార్కెట్‌కమిటి పాలకవర్గ ఎంపిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కత్తమీద సాములా మారింది. గత పాలకవర్గ పదవీకాలం పూర్తయిన అనంతరం మార్కెట్‌కమిటి చైర్మన్ బిసి మహిళకు రిజర్వ్ కావడంతో ఆ పదవికి మాడ్గుల మండలం సుద్ధపల్లికి చెందిన డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ సతీమణి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం స్వరూపగౌడ్‌ను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి మొదట నుండి అనుకూలంగా ఉన్నప్పటికి కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్ సతీమణి యాట గీతకు చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ఏఐసిసి కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి గట్టిగా పట్టుబట్టినట్లు ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో వంశీ వర్సెస్ కసిరెడ్డి అన్నరీతిలో మార్కెట్‌కమిటి పాలకవర్గ ఎంపిక తర్జన భర్జనల మధ్య గతకొన్ని నెలలుగా వాయిదాలుపడుతూ వచ్చింది. కాగా గత రెండురోజుల కిందట ఆమనగల్లు మార్కెట్‌కమిటి పాలకవర్గ ఎంపిక దాదాపు ఖరారైనట్లు , ఇందులో చైర్మన్‌గా కడ్తాల్ మండలం మక్తమాధారంకు చెందిన యాట గీత, వైస్ చైర్మన్‌గా అదే మండలానికి చెందిన గూడూరు భాస్కర్‌రెడ్డితో పాటు మాడ్గుల మండలానికి నలుగురు డైరెక్టర్లు, తలకొండపల్లి మండలానికి నలుగురు డైరెక్టర్లు, కడ్తాల్ మండలానికి ఒక డైరెక్టర్ పదవితో పాటు ఆమనగల్లు మండలానికి ఇద్దరు డైరెక్టర్లను ఎంపిక చేసినట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ 11మందిలో అధికభాగం కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి కాంగ్రెస్ కాండువా కప్పుకున్నవారేనని, దశాబ్దాల కాలంగా కాంగ్రెస్‌నే నమ్ముకొని, పార్టీ బలోపేతం మొదలు అభ్యర్థుల గెలుపుకు అహర్నిషలు కృషిచేస్తూ గడిచిన ఐదేండ్ల కాలంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో అక్రమంగా పోలీసు కేసులు, అణిచివేతలు, భౌతిక దాడుల వంటి అనేక అగచాట్లకు ఎదురొడ్డి నిలబడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సముచిస్థానం దక్కలేదని మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు పెదవి విరుస్తున్నట్లు తెలుస్తోంది. ఆమనగల్లు మార్కెట్‌కమిటి పాలకవర్గ ఎంపికలో చేర్పులు, మార్పులు చోటుచేసుకోకపోతే మండలంలోని వివిధ గ్రామాలలో చాలమంది కాంగ్రెస్ శ్రేణులు పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఆమనగల్లు మార్కెట్‌కమిటి పాలకవర్గ ఎంపిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కత్తిమీద సాములా మారినట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**ఏఎమ్‌సి పాలకవర్గంలో పార్టీ సీనియర్లకు అవకాశం కల్పించాలి**



బొడ్డు యాదయ్య, కాంగ్రెస్ నాయకుడు – ఇర్విన్

కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంటుంది. ఆమనగల్లు మార్కెట్‌కమిటి పాలకవర్గంలో దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీ బలోపేతానికి, అభ్యర్థుల గెలుపుకు రాత్రింబవళ్ళు కష్టపడ్డ సీనియర్లను విస్మరించి యేడాది కిందట పార్టీలో చేరినవారికి అవకాశం కల్పించడం సమంజసం కాదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే పెద్ద గ్రామపంచాయతి అయిన ఇర్విన్‌కు ఒక్క డైరెక్టర్ పదవి సైతం కేటాయించకపోవడం విడ్డూరంగా వుంది. డైరెక్టర్ల ఎంపికలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పునఃపరిశీలన చేసి అర్హులు, అనుభవం కలిగిన సీనియర్లతో కూడిన ఏఎమ్‌సి పాలకవర్గాన్ని ఎంపిక చేయాలని విజ్ఞప్తి.

**రైతు సమస్యల పట్ల అవగాహన ఉన్నవారికే పాలకవర్గంలో చోటివ్వాలి**

రాజగోని అంజియాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు – బ్రాహ్మణపల్లి



నాలుగు మండలాల రైతుల ప్రయోజనార్ధం పనిచేసే ఆమనగల్లు మార్కెట్‌కమిటి పాలక వర్గంలో రైతుల సమస్యల పట్ల అవగాహన ఉన్నవారికే స్థానం కల్పించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవచూపాలి. మాడ్గుల మండలానికి 4 డైరెక్టర్ స్థానాలు దక్కడం హర్షణీయమే అయినప్పటికి అందులో కూడ యేండ్ల కాలంగా పార్టీ కొరకు కష్టపడి పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పిస్తే బాగుంటుంది.

## ప్రజలకు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మొదటిపేజీ తరువాయి...** మహే శ్వరం నియోజకవర్గం కందు కూరు మండల పరిషత్ సమావేశం మందిరంలో బుదవారం తహసీల్దార్ గోపాల్ ఆద్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 64 చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మొత్తంలో కేసిఆర్ ఇచ్చినటువంటి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లక్ష రూపాయలు ఎట్లాగో వస్తాయి, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు ఇచ్చిన హామీలు ఎక్కడ, తులమ్ బంగారం ఎక్కడ పోయిందని అడిగారు. గృహలక్ష్మి ద్వారా మహిళలకు 2500 రూపాయలు ఎక్కడని, ఒకే ఇంట్లో పెంచన్ అవ్వకు తాతకు కలిపి రెండు పెంచన్ల ఇస్తానన్న మాట ఎక్కడ పోయింది, రైతులకు ఇచ్చిన మాట ఎటు పోయిందని ఏ రంగంపైన ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టానుసారంగా అన్ని రంగాలలో ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన పైన అవగాహన లేకుండా ఇష్టానుసారంగా పరిపాలిస్తున్నారు. అంతేకాకుండా కేసిఆర్ హయంలో ఫార్మసిటి నిర్మించడం జరిగిందని ఆ ఫార్మసిటిలో కోల్పోయిన భూముల హక్కుదారులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వారందరికి భూములు మళ్ళీ తిరిగి ఇచ్చేస్తామని కాంగ్రెస్ నాయకుల నోట ఇచ్చిన హామీల గూర్చి మాట రావడం లేదు ఎందుకని అన్నారు. ప్రజా సమస్యలపై బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం పోరాడలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు సురసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర శెట్టి, చెంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు విజయేందర్ ముదిరాజ్ డిసిసిబి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాయకృష్ణ రెడ్డి గోపాల్‌రెడ్డి, ఇందిరమ్మ, దశరథ, గోవర్ధన్ నరేందర్‌గౌడ్, శ్రీహరి, శ్రీలత, కలమ్మ, రాజు, మాజీ ఎంపిటిసిలు ఇందిర దేవేందర్ సురేశ్, రాములు, లలిత కుమార్, నాయకులు దామోదర్‌గౌడ్, అశోక్, బర్కమ్ వెంకటేశ్, తిరుపతి, తాళ్ళ కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు రోగాలతో మృతి చెందినా మున్సిపల్ అధికారులు స్పందించరా

**మొదటిపేజీ తరువాయి...** అంత్యక్రియల కోసం మృతదేహాన్ని తమ స్వస్థలం బీదరు తీసుకెళ్లారు. అంత్యక్రియలు ముగిశాక కుమారుడు అజాన్ షాకు తీవ్ర జ్వరం వచ్చింది. అక్కడి ఆస్పత్రికి తీసుకెళ్తుండగా బాలుడు మృతి చెందాడు. తల్లిదండ్రులు కూడ తీవ్ర జ్వరంతో అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఒకే ఇంట్లో ఇద్దరు చిన్నారులు డెంగ్యూ బారిన పడి మృతి చెందడంతో వాదే ముస్తఫా బస్తీ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఆ ఘటన మరువక ముందే వాది ఏ ముస్తఫా మునీర్ మస్జీద్ వద్దనివసించే నజీర్ అహ్మద్, డెంగ్యూతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో కూడా ఈ బస్తీకి చెందిన పలువురు డెంగ్యూ తో మృతి చెందారనీ కావున, మున్సిపాలిటి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని డెంగ్యు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని షేక్ ఆఫ్జల్, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బీజేఎంసీలో వివాహిత ఆత్మహత్య



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో వివాహిత ఆత్మహత్య కలకలం రేపింది. ఫ్యాన్‌కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. వివరాల ప్రకారం.. కడప జిల్లాకు చెందిన లక్ష్మి(25), గత ఆరు సంవత్సరాల క్రితం వెంకటేష్‌తో వివాహం జరిగింది. వారికి 5 సంవత్సరాల అభియాన్ శ్రీ కుమారుడు ఉన్నాడు. లక్ష్మి, వెంకటేష్‌ల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో బుధవారం ఉదయం లక్ష్మి కుమారుడిని హైదరాషాకోట్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో వదలడానికి తండ్రితో వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడింది. విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వికారాబాద్ మున్సిపల్‌లో లక్షల్లో స్కామ్...?

మొదటిపేజీ తరువాయి...

గత కొంత కాలం నుండి పాలకులు, అధికారులు కుమ్మక్కై భారీ ఎత్తున నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వివరాలలోకి వెళితే... గత ఆగస్టు 15న వికారాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ ఆధ్వర్యంలో కమీషనర్ జాకీర్ అహ్మద్ సమక్షంలో జరిగింది. అయితే మున్సిపల్‌లో మొత్తం కార్మికులు 5 గ్రూపుల చొప్పున ఒక్కోక్క గ్రూపులో 35 మంది ఉండగా మొత్తం సుమారు 177 మంది లోపు ఉన్నారు. ఈ కార్మికులు పలు విభాగాలలో పనులు చేస్తున్నారు. వీరందరికి 15వ ఆర్థిక సంఘం నుండి నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసి కార్మికులకు అందజేశారు. కొనుగోలు చేసిన నిత్యవసర సరుకులు యూనిఫాంమ్‌లు, చీరలు, టవాల్స్, ఆప్రాన్స్, మాస్కులు, చెప్పులు, బూట్లు, సబ్బులు, గ్లౌజ్‌లు, కొబ్బరినూనే, రేయిన్‌కోట్, రేడియమ్ జాకెట్లు ఉన్నాయి. కాని నిత్యవసర సరుకులకు ఖర్చు చేసిన నిధులు వివరాలను తెలుసుకొని కార్మికులు ఆశ్చర్యానికి గురైనారు. మొత్తం 290 మంది కార్మికులకు 15వ ఆర్థిక సంఘం నుండి రూ. 27,51,087 నిధులను ఖర్చు అయినట్లు పొందుపర్చారు. గత ఆగస్టు 3 నాడు జరిగిన సాధారణ సమావేశంలో ప్రియంబుల్ 10లో కూడా పారిశుద్ధ్య విభాగములో పని చేయుచున్న వర్కర్లకు మాత్రమే నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు ఆమోదించారు. కాని వస్తువులు మాత్రం 290 మందికి పంపిణీ చేసినట్లు పొందుపపర్చి లక్షల్లో నిధుల దుర్వినియెగానికి అధికారులు, పాలకులు పాల్పడిటన్లు ఆరోపనలు వ్యక్తం అవుతున్నాయి.

**290 మంది కార్మికులు ఉన్నారంటూ తప్పుడు లెక్కలు..!**

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఉన్నది సుమారు 177 మంది మాత్రమే. మిగితా విభాగాలలో ఎలక్ట్రిషన్స్ సుమారు 7, వాటర్‌మ్యాన్‌లు సుమారు 15 మంది, బిల్‌కలెక్టర్‌లు సుమారు 13 మంది ఉన్నారు. కార్మికులు 177 మందితో పాటు పలు విభాగాలలో పని చేసే వారు మొత్తం 212 మంది మాత్రమే ఉంటారు. కాని రికార్డుల్లో మాత్రం 290 మందికి ఇచ్చినట్లు రికార్డులో పొందుపరిచి 27.51 లక్షల నిధులను ఖర్చుచేసినట్లు చూపడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

**కార్మికులకు ఇచ్చే వస్తువులు ఇతరులకు ఎలా ఇచ్చారు..?**

పారిశుద్ధ్య కార్మికులు వాడే వస్తువులను ఇతరులకు ఎలా ఇచ్చారన్నదే ప్రశ్న. అందులో కొన్ని వస్తువులను కేవలం పారిశుద్ధ్య కార్మికులే ఉపయోగిస్తారు. అందులో యూనిఫాంమ్‌లు, చీరలు, ఆప్రాన్స్, మాస్కులు, గ్లౌజ్‌లు, రేయిన్‌కోట్, రేడియమ్ జాకెట్లు ఇలా వస్తువులు కేవలం పారిశుద్ధ్య కార్మికులే వాడుతారు. కాని పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన వస్తువుల అన్ని ఇతరులకు కూడా ఇచ్చినట్లు అధికారులు తప్పుడు లెక్కలు సృష్టించారు.

**ఒక్కొక్కరికి ఇచ్చిన వస్తువుల విలువ 5 వేల లోపే ఉంటుంది..!**

కార్మికులకు అందించిన వస్తువుల విలువ సుమారు 5 వేల లోపే ఉంటుందని వారు తెలుపుతున్నారు. ఆ వస్తువులను హోల్‌సేల్‌లో కొనుగోలు చేస్తే ఇంకా తక్కువ ధరకే వస్తుందని, కాని ఒక్కొక్కరికి రూ. 9500 చొప్పున మొత్తం 290 మందికి 27 లక్షలు ఖర్చు అయ్యిందని చూయించడం విడ్డూరంగా ఉందని కార్మికులు పాలకులపై మండిపడుతున్నారు.

**10 లక్షలకు పైగా నిధుల కుంబకోణం..?**

కార్మికుల నిత్యవసర సరులకుల పంపిణీ విషయంలో పాలకుల పాత్ర కూడా మెండుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. పాలకులు, అధికారులు తప్పడు లెక్కలు సృష్టించి ఒకటికి రెండింతలు నిధులను పక్కదారి పట్టించారని పలువురు ఆరోపిస్తున్నారు. పక్కదారి పట్టించిన నిధులను వాటాల రూపంలో అధికారులు, పాలకులు పంచుకుంటున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పంపిణీ చేసిన వస్తువులకు మొత్తం కార్మికులకు కలిపి 15 లక్షలలోపే ఖర్చు అవుతాయని, కాని 27 లక్షలు ఖర్చు చేసినట్లు తప్పడు లెక్కలు చూయించి నిధులను పక్కదారి పట్టించడం బాధాకరమని కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్ మున్సిపల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

వికారాబాద్ మున్సిపల్‌లో ఈ మద్య కాలంలో ఎన్నో అవినీతి అక్రమార్కులకు పాల్పడుతున్న పాలకులు, అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్‌లో అకస్మిక తనిఖీలు చేసి అధికారుల విధులపై నిఘా పెట్టాలని సూచిస్తున్నారు. గాడితప్పిన పాలనను సరైన ధారిలో పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో
# మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

బుధవారము కాన్ఫరెన్సు హాలు జిల్లాలోని అందరు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీడీఓ లు మరియు వైద్యాధికారులను ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావలసిన మౌలిక వసతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ గురించి అనేక సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో స్లాబ్ పై నీరు నిలవడం, స్లాబ్ నుండి నీరు లీక్ కావడం, పగుళ్లు మరియు ఇతర సివిల్ పనులు ఏవైనా చేయించాల్సిన అవసరం ఉంటే మరియు నీటి సరఫరా మరియు డ్రైనేజ్ వ్యవస్థలో సమస్యలు ఉన్నట్లయితే వాటి రిపేరు కొరకు వెంటనే ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు కావలసిన కనీస సౌకర్యాలైన వీల్ చైర్స్, పేషంట్ వెయిటింగ్ ఏరియాలో కుర్చీలు మరియు ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నట్లయితే తెలియచేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఎలక్ట్రికల్ రిపేర్స్ ఉంటే చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు మరియు హాలొజన్ లైట్లు డి ఆర్ డి ఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఇతర ఏ విధమైన సివిల్ వర్క్స్, కార్పెంటర్ వర్క్స్ ఉన్నట్లయితే అన్ని పనులకు సంబంధించిన ఎస్టిమేషన్లను ఎంపీడీవోలకు గాని లేదా కలెక్టర్ గారి కార్యాలయంలో గాని అందజేయాలని ఆదేశించారు. ఈ జూమ్ మీటింగ్ లో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) సుధీర్ ,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బంట్వారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పి నారాయణ రెడ్డి




రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి

బంట్వారం, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23)ః బంట్వారం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ విభాగాలను, రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడి ప్రజాసేవలో మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సభ్యులు డిఎస్పి కె. శ్రీనివాస్ రెడ్డి, దారులు సర్కిల్ సిఐసి రఘురాములు, తదితరులు పాల్గొన్నారు.

# బీజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన : చంద్రారెడ్డి




సభ్యత్వం చేస్తున్న దృశ్యం.

కీసర, మేజర్ న్యూ్స(అక్టోబర్ 23)ః బిజెపి చేపట్టిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి పేర్కొన్నారు. నాగా రం మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద జరిగిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం లో నాగారం మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, సూర్య శేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతమ్‌చెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, బీ ఎస్ ఎన్ ఎల్ రమేశ్, నరేందర్ రెడ్డి, మహిళా మోర్చా నుండి జ్యోతి, శైలజ, బువనేశ్వరి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



## ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా లోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలోని పాఠశాలలో విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కావున జిల్లా లోని విద్యార్థిని, విద్యార్థులు తెలుగు,ఇంగ్లిష్ మరియు ఉర్దు భాషలలో నిర్వహించే ఇట్టి వ్యాసరచన పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. విద్యార్థులు రాసిన వ్యాసాలను 28.10.2024 రోజు వరకు ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని అన్నారు.

## మృతురాలు కుటుంబానికి
# ఆర్థిక సాయం

- గుండాల గ్రామానికి చెందిన చింతకింది మంగమ్మ



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః అనారోగ్యంతోబాధపడుతూ మంగళ వారం రాత్రి మరణించారు.గ్రామ పెద్దలు తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు చింతకింది చిన్న దస్తయ, భీమయ్య వాళ్లకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం రూ. 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో లో మాజీ ఎంపీటీసీ బాలయ్య, మల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కోలా వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, టీచర్ ఆశప్ప, దోమ దస్తప్ప, కర్రె కాశప్ప, పోతిరెడ్డిపల్లి శ్రీను, నక్క బాబు, కోతి శీను, చింతకింది దస్తయ, చెవిటి దస్తాయ, లక్ష్మప్ప, నరేష్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 18 మందికి ఉద్యోగాలు

- జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాధిక




జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాధిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని తమ కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళా కు విశేష స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి రాధిక అన్నారు. ఇందులో, పదవ తరగతి మొదలు కొని డిగ్రీ పూర్తి చేసిన 18 మంది నిరుద్యోగ యువతి, యువకులను కె.యల్. గ్రూప్ ఎచ్.ఆర్ ప్రతినిదులు ఇంటర్వ్యూలను నిర్వ హించి వారి, వారి విద్యార్హతలను బట్టి వివిధ హోదాలలో ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రాధిక శుభాకాంక్షలు తెలియజేశా రు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామని, నిరుద్యోగు లు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని ఆమె సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

- మేడిగడ్డ తాండలో అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎంపిడిఓ
- పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులంతా విధిగా సమయపాలన పాటించాలని సూచన
- ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేలా పకడ్బందీ చర్యలు : ఎంపిడిఓ కుసుమమాధురి







ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 23): ప్రజాసమస్యల పరిష్కారానికి గ్రామస్థాయి నుండి మండలస్థాయి వరకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆమనగల్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. ప్రధానంగా ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యలను దూరం చేసేందుకు ఎప్పటికప్పుడు క్షేత్రపర్యటనగావించి గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండ గ్రామపంచాయతిని బుధవారం గ్రామకార్యదర్శి, మిషన్‌భగిరధ ఏఇ, ఉపాధిహామి సిబ్బందితో కలిసి ఎంపిడిఓ, ఎంఇఓ పాండు సందర్శించారు. ఈసందర్భంగా తాండలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులు, మధ్యాహ్నభోజనం, విద్యార్థులకు అందుతున్న బోధన సౌకర్యాలను వారు పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేలా పాఠ్యాంశాల్లోని వివిధ ప్రశ్నలనడిగారు. ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్యపుస్తకాలు వివరాలను ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయురాలు సంతోషిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీడీఓ కుసుమమాధూరి మాట్లాడుతూ ఉపాధ్యాలంతా విధిగా సమయ పాలన పాటించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. హరితహారంలో మొక్కలు నాటడం, నీటి ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్యం నింపాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈజీఎస్ నర్సరీని ఎంపిడిఓ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యకు సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని ఉపాధిహామి కూలీలకు సూచించారు.అనంతరం తాండ సమీపంలోని తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు పైకి ఎక్కి ట్యాంకు లోపల భాగం పరిశుభ్రతను ఎంపిడిఓ పరిశీలించారు. నీరు కలుషితం కాకుండా పరిశుభ్రమైన సుద్ధనీటిని ప్రజలకు అందించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆమె సూచించారు. వారానికి మూడు సార్లు ట్యాంక్‌లను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్యను ఆదేశించారు. అదేవిధంగా .మురికి నీరు నిల్వవుండటం వల్ల త్రాగునీరు కలుషితమైన ప్రజలు రోగాలబారిన పడతారని రోడ్లపక్కన, ఇండ్ల సమీపంలో వర్షపునీరు నిల్వ వుండకుండ చర్యలు చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి, జీపీ ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించాలని ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు. ఆయా అభివృద్ధి పనులు పరిశీలన సమయంలో ఎంపిడిఓ వెంట మిషన్ భగీరథ ఏ.ఈ వాగ్దేవి, గ్రామ కార్యదర్శి వెంకటయ్య, ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, గ్రామస్తులు విజయ్‌రాథోడ్ తదితరులున్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా వీర్లపల్లి ప్రమాణ స్వీకారం




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 23) : రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి తనకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనది







చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబరు23): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనదని జిల్లేడు మాజీ సర్పంచ్ మీదిగడ్డ బాబురావు అన్నారు. మండలంలోని జిల్లేడు ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు పతంజలి, ఉపాధ్యాయురాలు జ్యోతి కుమారీలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా తమ పాఠశాలలో విద్యా బోధన చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని అన్నారు. ఎ క్కడ ఉన్నా విద్యార్థుల జీవితాలు వెలిగించాలని కోరారు. అలాగే కొత్తగా బాధ్యతలు తీసుకున్న ప్రధానోపాధ్యాయులు రజితకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపాద్యాయునీలు శ్రీదేవి, సంద్య, పాఠశాల చైర్మన్ లక్ష్మి, నవీన్ పటేల్, బాలరాజు, రాజన్న, వెంకటేష్, ప్రకాష్, దోమ వెంకటేష్, శివ, సాయి రాం, రవి, జాని, రమేష్, చంద్రయ్య, వెంకటమ్మ, సంతోష, శివలీల, మమత, అరుణ, భీమమ్మ, పోచమ్మ తదితరులు ఉన్నారు.

# జిమ్స్ హోమియోపతిక్ ఆరోగ్య అవగాహనా సదస్సులు : డాక్టర్ రమ్య కృష్ణ




కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) : చిన్నపిల్లల్లో తరచుగా కాల్షియం లోపం వల్ల వచ్చే ఎముక రుగ్మతలను మనం నివారించవచ్చు, అని డాక్టర్ రమ్యకృష్ణ అన్నారు.జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బుధవారం సంగెమ్ గ్రామ ఐ సి డి ఎస్ అంగన్వాడీ సూపరవైజర్ శ్రీమతి శమంతా కేశంపేట డివిజన్ వారి సహకారంతో పిల్లల ఎముకలు కీళ్ళ ఆరోగ్య అవగాహనా సదస్సు నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా జిమ్స్ కాలేజ్ పిడియాట్రిక్స్ పి.జి బృందం గర్భిణీ మరియు బాలింతలకి పిల్లల్లో వచ్చే ఎముకల మరియు కీళ్ల సంబంధించిన వ్యాధులు వాటి లక్షణాలు, త్వరగా గుర్తించేందుకు అనువైన పరీక్షలు వివరంగా తెలిపారు. తద్వారా పిల్లల్లో తరచుగా కాల్షియం లోపం వల్ల వచ్చే ఎముక రుగ్మతలను మనం నివారించవచ్చు, దేశంలో ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య, వీటిలో చాలా వరకు చిన్న వయస్సులో నివారించవచ్చు. అని తెలిపారు. అలాగే, అవగాహన కార్యక్రమాల ద్వారా వ్యాధి పరిస్థితిని ముందుగానే గుర్తించడం వల్ల పిల్లలు మరియు వారి కుటుంబాలలో వ్యాధి భారాన్ని తగ్గించడానికి ముందస్తు జోక్యం చేసుకోవచ్చు, ఇలా వీరు కూడా సాధారణ పిల్లలతో సమానంగా జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అని డాక్టర్ రమ్యకృష్ణ తెలిపారు. పీడియాట్రిక్ విభాగం వారు ఈ పిల్లల యొక్క ముఖ్యమైన లక్షణాల గురించి కూడా వివరించడం జరిగింది, వారిని గుర్తించడానికి కొన్ని ఆధారాలను సూచించారు, వివిధ చికిత్సలు మరియు హోమియోపతి మందులతో వారిని ఎలా నిర్వహించాలి, తద్వారా వారు స్వతంత్రులుగా మరియు వారి దాగి ఉన్న ప్రతిభపై దృష్టి పెట్టగలరు. అని అవగాహన కల్పించారు. కార్యకామంలో డాక్టర్ రమ్య కృష్ణ, రెండు వ్యాధులపై అవగాహన క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ వార్డు నెంబర్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు శశికల , శివ లీల, ఎ ఎన్ ఎమ్ వీణ, ఆశ వర్కర్లు, జిమ్స్ పి జి డాక్టర్లు సమీరా, సుచి, లహరి, రుఖియా, అభినయ, సుమారు 50 మంది అంగన్వాడీ పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# వీధి కుక్కల వీరంగం- 35 మేకలు మృతి




షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 23 ) : రోజురోజుకు వీధి కుక్కల వీరంగం పెరిగిపోతూ ఉంది. తాజాగా షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో వీధి కుక్కలు వీరంగం సృష్టించాయి. కార్ల శంక రయ్య అనే వ్యక్తికి చెందిన 35 మేకలను వీధి కుక్కలు కరవడంతో మృతి చెందాయి.మరికొన్నింటికి గాయాలయ్యాయి.వీటివలన ప్రజలు సైతం గాయాలపాలై,మరణించిన సందర్భాలు కూడా వున్నాయి.వీటిని కట్టడి చేయడానికి గ్రామ పంచాయితీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.కార్ల శంకరయ్య ఆర్థికంగా నష్టపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు
- జుంటుపల్లి ఫారెస్ట్ లో పులి సంచారం గురించి ఆరా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ మేజర్ (న్యూస్ 23)ః మండలం పరిధిలోని హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని,గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలను మెసం చేసి తప్పుడు జీవోలు ఇచ్చిందని,ఆ పనులు చేసిన కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆవిధంగా కాకుండా ఆర్థిక శాఖ ఆమోదంతో పరిపాలనా పరమైన అనుమతులతో తాండూరు నియోజకవర్గానికి సుమారు 230 కోట్ల రూపాయలు రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి సమక్షంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తో పాటు సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో అందరూ కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు..యాలాల మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ప్రధాన సమస్యలు అయిన డ్రైనేజీ, రోడ్ల ఏర్పాటుకు త్వరలో నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలోనే రెండవ మధ్యధర ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొస్తా జుంటుపల్లి, పగిడిపల్లి, అక్కంపల్లి,పెర్కంపల్లి,తాండ సాగునీరు అందించే ఏకైక ప్రాజెక్టు గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే తాత్కాలికంగా మరమ్మతులు చేయించడం జరిగిందని, సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. వానాకాలంకు సంబంధించిన వడ్ల కొనుగోలు కేంద్రాలు త్వరలోనే ప్రారంభిస్తామని, ఈసారి ప్రత్యేకంగా సన్న రకం, దొడ్డు రకం వడ్లకు ప్రత్యేకంగా సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జుంటుపల్లి అడవి ప్రాంతంలో పులి సంచారం గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి,యాలాల సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ,సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, భీమప్ప కాంగ్రెస్ అధ్యక్షులు నర్సిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, తాండూరు ఏఎంసి డైరెక్టర్ మొగులప్ప, తిమ్మాయిపల్లి రాజు,స్థానిక నాయకులు కార్యకర్తలు మనోహరన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్

# నిధులు వెంటనే విడుదల చేయాలి

- విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సమస్యలు పరిష్కరించాలి
- ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదు
- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేసిన ఏఐఎస్ఎఫ్ బృందం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్, నిధులు విడుదల చేయాలనీ నిర్వహించిన ఛలో కలెక్టర్ కార్యాలయం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారు. ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారు. కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోంది. అధికారం చేపట్టి పది నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యారంగంలో ఉన్న సమస్యలు పట్టించుకోవడం లేదు. సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న విద్యాశాఖ, రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకుని కనీసం విద్యార్థుల సమస్యలపై దృష్టిపెట్టకుండా, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ లో ఉన్న 8 వేలకోట్ల స్కాలర్షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. గత మూడు సంవత్సరాలుగు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తమ కోర్సులు పూర్తి అయిన కూడా కళాశాలల యాజమాన్యాలు వారి ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు పై చదువులకు, మరియు ఉద్యోగాలకు వెళ్లలేక, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధ నం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మేడ్చల్–. మల్కాజ్గిరి జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహమాన్, మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్ ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు అరవింద్, శశిధర్, మహేష్, దుర్గారావు, సమీర్ మరియు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# దాడికి పాల్పడిన నిందితులను రిమాండ్‌కు తరలింపు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః కుల్కచర్ల మండలం పరిధిలోని అంతారం గ్రామంలో పాత కక్షలతో ఒక వర్గంపై దాడి చేయడంతో ఏడుగురికి తీవ్ర గాయాలైన ఘటన తెలిసిందే కాగా ఇట్టి విషయంపై మంగళవారం స్థానిక పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి బుధవారం ఏడుగురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ... ఏలాంటి సమస్యలు ఉన్న సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

### కార్మికులు ఆరోగ్య శిబిరాలను

# సద్వినియోగం చేసుకోవాలి



సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య పరీక్షలు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 23): భవన నిర్మాణ, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ హెల్త్‌కేర్ వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుతో కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుంద న్నారు. కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన కార్మికులకు 50 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అనువుగా బస్సులు నడపాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 23): ఆర్టీసీ బస్సులను విద్యార్థులకు అనువుగా నడపాలని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామం నుంచి కొడంగల్‌కు రెండు బస్సులు నడపాలన్నారు. రుద్రారం నుంచి టేకుల్‌కోడ్, అన్నారం, అంగడిరైచూర్, లక్ష్మీపల్లి, చిట్లపల్లి, సంగాయిపల్లి గ్రామాల మీదుగా కొడంగల్ పట్టణానికి విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వస్తుంటారని తెలిపారు. విద్యార్థులకు సరిపడే బస్సులు లేకపోవడంతో పాటు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు ఆర్టీసీ అధికారులకు వివరించినా స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థులకు సరిపడే బస్సులను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నగేశ్, నరేశ్, స్రవంతి, గోపాల్, పావని, స్పందన, అశ్విని, శేఖర్, చాంద్‌పాష, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలి

- అర్హులైన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి
- రాజకీయ నేతలతో తహసీల్దార్ సమావేశం




కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 23): ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని, అర్హులైన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణకు రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని కోరారు. 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉందా, ఏవైనా తప్పులు ఉన్నాయా పరిశీలించుకోవాలన్నారు. వచ్చే నెల 9, 10వ తేదిల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కొడంగల్ మండలంలోని ప్రతీ పోలింగ్ బూత్‌లో బూత్ లెవల్ అధికారుల దగ్గర 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఓటరు జాబితాలో తప్పుల సవరణ, చనిపోయిన వారి పేర్ల తొలగింపుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల నేతలు, డిప్యూటీ తహసీల్దార్ అనితా, రెవెన్యూ అధికారులు, సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.

# మూసీ బాధితుల జోలికి వస్తే పోరాటమే

– బాధితుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తాం – ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, రాజేంద్రనగర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి





గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23) : మూసీ బాధితులకు భారతీయ జనతా పార్టీ అండంగా నిలుస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వ్యాఖ్యానించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్, బైరాగిగూడ, గంధంగూడ తదితర ప్రాంతాలలో బీజేపీ పార్టీ శ్రేణులు సమావేశమయ్యాయి. ప్రధానంగా విఘ్నేశ్వర కాలనీ, శివపురి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, మారుతీనగర్, కర్వేల్ హోమ్స్, డ్రీమ్ హోమ్స్, కేంద్రీ విహార్, విశాల్ నగర్, సాయి హర్షకాలనీ, సాయిరామ్ నగర్, మధు పార్క్, రిచ్‌మండ్ విల్లాస్ ప్రాంతాలకు చెందిన వాసులతో మూసీ బాధితులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూసీ బాధితులకు న్యాయం జరిగే విధంగా భారతీయ జనతా పార్టీ భాధితులకు అండగా ఉంటుందని విరించారు. మూసీ నిర్వాసితులు రూపాయి రూపాయి కూడబెట్టి సంపాదించిన ఇంటిని ప్రభుత్వం కూల్చివేయడం ఎంత వరకు సమంజసమన్నారు. మూసీని సుందరీకరణ చేయాలనుకుంటే మూసీ పునర్జీవం పోయాలనుకుంటే చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ హైడ్రా పేరుతో ఈ హైదరాబాద్ శివారులో ఉన్న మురికి నీరు అంతా వచ్చి మూసీలో కలుస్తున్నప్పుడు దానికి పైపులైన్ ద్వారా ఎస్‌టీపీఎల్‌లు నిర్మించి ఫిల్టర్ చేసి మూసీలోని వదిలి పెట్టాలన్నారు. కానీ ఆ ప్రక్రియ ఎక్కడ కూడా మొదలు పెట్టకుండా కట్టుకున్న ఇళ్లను కూలుస్తాం, భవిష్యత్తులో ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చే సేలా వ్యహరిస్తుందన్నారు. ప్రజల ఆస్తిని, వారి భూముల్లో ఇళ్లు కట్టుకుంటే దౌర్జన్యంగా, అన్యాయంగా పేదల ఇళ్లు కూల్చుతామంటే దాని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో బీజేపీ ఒప్పుకోదన్నారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న ప్రకాష్‌గౌడ్ తన సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ఓటు వేసి గెలిపించిన ప్రజలను మోసం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. పేద ప్రజలు కట్టుకున్న ళ్లను కూల్చివేస్తే ప్రభుత్వం సాధించేది ఏమీ లేదని, ప్రభుత్వం వెంటనే చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని బీజేపీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేఎంసీ అధ్యక్షులు మహేష్ యాదవ్, మహాలింగంగౌడ్, భీమార్జున్‌రెడ్డి, వేణురెడ్డి, రవి, రఘు, ప్రశాంత్, నరేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) శంకర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన గండి చెర్ల గోవర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రోజున మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఆమెను కలిసి, అనంతరం శంకర్పల్లిలో గోవర్ధన్ రెడ్డిని నాయకులంతా కలిసి పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్తను ఒక తాటిపై తెచ్చి, తిరిగి మండలంలో టిఆర్ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తెస్తామని తెలిపారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి కి, మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నిరంతరం రుణపడి ఉంటానని అన్నారు. ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ పనితీరును, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వారి వాగ్దానాలను, వెంటనే ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

# ఆర్‌సిఐ నుండి ఎయిర్‌పోర్ట్ హోటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు

★హెచ్ఆర్ డిసిఎల్ అధికారులతో సమావేశమైన మేయర్ పారిజాత



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):ఆర్ సిఐ ఎక్స్ రోడ్ నుండి ఎయిర్పోర్ట్ హోటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు పనులు పూర్తయితే శ్రీశైలం వెళ్లే రహదారి వాహనదారుల ప్రయాణానికి సులువుగా మారుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్ సిఐ ఎక్స్ రోడ్డు నుండి ఎయిర్పోర్ట్ హోటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం హెచ్ఆర్ డిసిఎల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్ రోడ్డు పనులను త్వరగా ప్రారంభించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేసి,రోడ్డు యొక్క హద్దులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ డిసిఎల్ ఈఈ విజయ్ కుమార్, డిఈఈ నరసింహ రాజు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, గంగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# బీజేపీ బలోపేతానికి యువత కృషి చేయాలి : చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23) : బీజేపీ బలోపేతానికి యువత కృషి చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. బుధవారం చేవెళ్లలో బీజేపీ సభ్యత్వం నమోదుపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఖానాపూర్, ఘనాపూర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని నెరవేర్చేందుకు యువత కృషి చేయాలని, ప్రతి గడపగడపకు బీజేపీ సభ్యత్వం అందేలా చొరవ తీసుకోవాలన్నారు. యువత బీజేపీ సిద్ధాంతాల వైపు మొగ్గు చూపుతున్నారని, యువకులు స్వచ్ఛందంగా బీజేపీలో సభ్యత్వ నమోదు చేసుకునేందుకు ముందుకొస్తున్నారన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో దశాబ్దాకాలంగా బ్రహ్మాండమైన పాలనతో పాటు అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, బీజేవైఎం నాయకులు ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు కృష్ణ, శర్వలింగం, శంకర్ తదితరులు ఉన్నారు.



## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

– కడ్తాల్ ఎంపిడిఓ సుజాతనాయక్




కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): కాలుష్యరహిత సమాజ నిర్మాణానికి వితాతం కలిగించే ప్లాస్టిక్‌ను నివారించేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని కడ్తాల్ మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి సుజాతనాయక్ కోరారు. పరిసరాలను పరశుభ్రంగా వుంచుకోవడంతో పాటు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగించి భావితరాలకు బాసటగా నిలువాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి లో బుధవారం స్వచ్ఛతా హీసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ సుజాతనాయక్‌తో పాటు జిల్లా యూత్ స్పెషల్ ఆఫీస ర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మైసిగండి మైసమ్మ దేవాలయ ఆవరణలో ప్లాస్టిక్ నిషేదంపై దుకాణదారులు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైసిగండి మాజీ వార్డు సభ్యుడు తులసిరామ్ నాయక్, గ్రామ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనునాయక్, నాయకులు నరేష్, సీతారాం, సుధీర్, చిన్న, విజయ్, నెహ్రు, చందు, శివ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై మాలలంతా సంఘటితం కావాలి

★ఈనెల 27న నాగర్‌కర్నూల్‌లో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

★వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో మాల మహానాడు షాద్‌నగర్ ఐక్యవేదిక నాయకులు బిశ్వ రామకృష్ణ, డాక్టర్ బుచ్చయ్య పిలుపు



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23):ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండ హక్కుల సాధన, ఆత్మగౌరవం కొరకు మాలలంతా సంఘటితం కావాలని షాద్‌నగర్ మాలమహానాడు ఐక్యవేదిక నాయకులు భీష్మ రామకృష్ణ, డాక్టర్ బుచ్చయ్యలు పిలుపునిచ్చారు. మేరకు ఈనెల 27న హలో మాల..ఛలో నాగర్‌కర్నూల్ పేరిట మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం నందిగామ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీష్మ రామకృష్ణ, డాక్టర్ బుచ్చయ్యలు పాల్గొని మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేలా గ్రామ గ్రామం నుండి మాలలంతా అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏకుల వెంకటయ్య, ఎం ప్రభయ్య, దార సురేష్, ఏకుల జంగయ్య,ఏకుల రవి,బీస జంగయ్య, చంద్రయ్య, ఏ కృష్ణ, తడకల జంగయ్య, గణేష్ ,పూర్ణం శ్రీకాంత్, శ్రీను, ప్రవీణ్, నర్సింగ్, కరుణాకర్, సంపత్, బి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కాం గ్రెస్ పార్టీ మండల నాయకుడు మోత్కూరు వెంకటేష్ తండ్రి కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎ సిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు ఆనందం, రాం రెడ్డి, వెంకటేష్, ఎల్లయ్య, రామయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, భాను, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు చేసిన పోలీసులు



కోటపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః పొలానికి ఎడ్లను తీసుకుపోయిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి మండలం బార్వాద్ తండాకు చెందిన నేనావత్ చాప్లా నాయక్ తండ్రి సంగ్యా నాయక్, వయస్సు 60 ఏళ్ళు అనే వ్యక్తి తేది 17.10.2024 రోజు తన ఎడ్లను తోలుకొని పొలానికి వెళ్లి కొద్దిసేపటి తర్వాత పక్క పొలం వారికి తన ఎడ్లను చూడండి సాయంత్రం వరకు మా కూతురు వద్దకు పోయి వస్తానని చెప్పి కంకణాలపల్లి తాండ లో ఉన్న కూతురు వద్దకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం, మరుసటి రోజు కూడా రాకపోయేసరికి కొడుకు నేనవత్ రవి కోటపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తప్పిపోయిన చాప్లా నాయక్ కొడుకు రవి నాయక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్టు కోటపల్లి ఎస్ఐ స్రవంతి తెలిపారు.

## ఇష్టానుసారంగా తయారుచేసిన ఇర్వీన్ ఓటరుజాబితాను సవరించాలి

★కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల కమీషనర్‌కు విన్నపించిన ఎన్నమల్ల గోవర్ధన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామంలో వీధి నంబర్‌లు గాని, ఇంటి నంబర్లను పరిగణలోకి తీసుకోకుండ తమ పంచాయతి కార్యదర్శి 11, 12 వార్డులకు చెందిన ఓటరు లిస్టును ఇష్టానుసారంగా తయారుచేశారని దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎన్నమల్ల గోవర్ధన్ ఆరోపించారు. తప్పుల తడకగా రూపొందించిన అట్టి ఓటరు జాబితాను సవరించాలని పంచాయతి కార్యదర్శి మొదలు మండలపరిషత్ అభివృద్ధి అధికారికి పలుమార్లు వ్రాతపూర్వకంగా విన్నపించినా పట్టించుకోకపోవడంతో ప్రజావాణీలో జిల్లా ప్రాజెక్టు అధికారికి సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు పంచాయతి కార్యదర్శి ఇష్టానుసారంగా రూపొందించిన ఓటరు జాబితాను వెంటనే సవరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను కలిసి విన్నపించనట్లు గోవర్ధన్ తెలిపారు. ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని 11, 12 వార్డుల ఓటరు జాబితాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులకు న్యాయం జరిగేలా చూడాలని ఎన్నికల కమీషనర్‌ను కోరినట్లు ఆయన వివరించారు. కమీషనర్‌కు వినతిపత్రం అందజేత సమయంలో కాంగ్రెస్ నాయకులు పగడాల ధర్మ (వెంకటయ్య), ఇర్విన్ యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, గ్రామ నాయకులు బావాజీ వెంకటయ్య తదితరులు ఉన్నట్లు గోవర్ధన్ వివరించారు.

# సమయపాలన పాటించని మండల వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

- పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః సమయపాలన పాటించని మండల వైద్యాధికారి వాజుద్దీన్ పై చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని ప్రాథమిక వైద్యశాలలో ఆసరా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా ఈ కార్యక్రమం ఉదయం 09 గంటలకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి హాజరయ్యారు. ఎంతసేపటికి మండల వైద్యాధికారి వాజుద్దీన్ రాకపోవడంతో క్యాన్సర్ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో 12 గంటలకు మండల వైద్య అధికారి రావడంతో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి వైద్యాధికారిపై ఆగ్రహించారు. ఉదయం నుండి బారులు తిరిన రోగులకు ఈ సమయంలో వస్తే వైద్య పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు, ఇలాంటి వైద్య సదుపాయాలు అందిస్తారని మండిపడ్డారు. ఏదో ఒక వంకతో సాకులు చెబుతూ ఆలస్యంగా వస్తున్నామని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. వెంబడి జిల్లా



వైద్యాధికారి వాజ్జుద్దీన్ ని హెచ్చరిస్తున్న కనకం మొగులయ్య, భీంరెడ్డి

వైద్యాధికారికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఆస్పత్రిలో రోగులకు సంబంధించి మందులు అందుబాటులో లేకపోతే బయటికి రాయాల్సిన అవసరం ఏముందని అడిగారు. ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు సక్రమంగా లేకుంటే ఎమ్మెల్యే చోరువ తో అన్ని రకాల వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని మండల ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. లేనియెడల ఇక్కడికైనా ట్రాన్స్ఫర్ చేసుకోమని హెచ్చరించారు.

### తప్పతాగి.. నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు..

## నిందితుడికి పదేళ్లు జైలు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 23) : తప్పతాగి.. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన ఘటనలో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, 23 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు బుధవారం ఎల్‌బీనగర్ తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి తీర్పు వెల్లడించారు. ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన కావలి శ్రీను నిత్యం షాద్‌నగర్ నుండి నాగులపల్లికి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు. అదే గ్రామానికి చెందిన బోడంపాటి గోవర్ధన్ వ్యక్తిగత పనుల నిమిత్తమై 2021 ఏప్రిల్ 10న షాద్‌నగర్‌కు వచ్చి కావలి శ్రీను ఆటోలో గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. ఆ సమయంలో గోవర్ధన్‌తో పాటు ఆటోలో మహేష్, సత్యమ్మ, చంద్రకళలు కూడా ప్రయాణిస్తున్నారు. షాద్‌నగర్ నుండి బయల్దేరిన ఆటోను కావలి శ్రీను మద్యం తాగి అతివేగంగా నడిపించడంతో మార్గమధ్యంలోనే బోల్తాపడింది. ఈ ఘటనలో బోడంపాటి గోవర్ధన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పట్టణంలోని భగీరథ కాలనీలో నివాసం ఉంటున్న అతని బంధువు కందూరి కృష్ణయ్య గౌడ్ అక్కడికి చేరుకొని మెరుగైన చికిత్స కోసం బాధితుడిని శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆసుపత్రిలో చేర్పించాడు. చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి బోడంపాటి గోవర్ధన్ మృతిచెందాడు. ఈ విషయమై కందూరి కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో కోర్టు పూర్వాపరాలను పరిశీలించి శ్రీనివాస్‌కు పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు 23వేల జరిమానా విధించింది.

## ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవిన్యూ అధికారులు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ మైలార్దేవపల్లి డివిజన్ లో ప్రభుత్వ స్థలం లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను పోలీస్ బందో బస్తు తో కూల్చివేసిన అధికారులు ఈ సందర్బంగా తహసీల్దార్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే వారిపైన చట్టరీత్యా చేర్యలు తీసుకుంటాం అని అన్నారు.

## పూసల సంఘం భవన నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు



ఆమనగల్లు, మేజర్‌న్యూష్ (అక్టోబర్ 23): ఆమనగల్లు మున్సిపాలిటిలో పూసల సంఘం బిసి భవన నిర్మాణానికి తోడ్పాటునందించాలని బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య ఆధ్వర్యంలో పూసల సంఘం నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే పూసల సంఘం భవన నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ నిధులు 5లక్షల రూపాయలను కేటాయిస్తూ ప్రొసిడింగ్‌ను అందజేసినట్లు పూసల సంఘం నాయకులు తెలిపారు. అడిగిన వెంటనే భవన నిర్మాణానికి తోడ్పాటునిచ్చిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, పూసల సంఘం నాయకులు సత్యం, నర్సింహ్మా, వెంకటేష్, మోహన్, నరేందర్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఎన్ డిపి నాల పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్సీ రహమత్ బేగ్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23):నబిల్ కాలనీ ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తి చేయాలని మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీరహ్మత్ బేగ్ అన్నారు. బుధవారం ఆయన జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులను జల్ పల్లి మజ్లిస్ పార్టీ ఇంచార్జ్ అహ్మద్ సాది, చైర్మన్ అబ్దుల్లా సాది, స్థానిక కౌన్సిలర్ అహ్మద్ కసాదితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎస్ఎన్ డిపి నాల పనులు 95 శాతం పూర్తయ్యాయని,పనులు పూర్తయిన వెంటనే నాలా పనులు జరిగిన చోట సీసీ రోడ్డు కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయితే నబిల్ కాలానికి ఉన్న సమస్య శాశ్వతంగా పరిష్కారమైనట్లేనన్నారు. ఈ కార్యక్రమంలొ స్థానికులు పాల్గొన్నారు.

# మార్నింగ్ టు మిడ్ నైట్..!



● బెల్టు దుకాణాల నిర్మూలనలో ఎక్సైజ్ శాఖ విఫలం ● అందరికీ అందుబాటులో మద్యం ● లిక్కర్‌కు బానిసై గ్రామాల్లో ఉసూరుమంటున్న ప్రాణాలు ● ఎక్సైజ్ అధికారుల తీరుపై విమర్శలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 23) : పొద్దున నిద్రలేస్తే గ్రామాల్లో స్వచ్ఛమైన పాలు దొరకడానికి కూడా కాస్త సమయం పడుతుంది.. కానీ తెల్లవారక ముందే అందరికీ అందుబాటులో లిక్కర్ లభిస్తుందంటే గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు. నిత్యం ఎప్పుడు కావాలన్నా అందుబాటులో మద్యం ఉండడంతో తాగుడుకు బానిసై రోజువారీ కార్యక్రమాలు కూడా చేసుకోలేని పరిస్థితికి కొందరు దిగజారడం బాధాకరమైన విషయం. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. జనాభాకు అనుగుణంగా గ్రామాల్లో మద్యం నిలువలు ఉన్నాయంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలంలో 29 గ్రామ పంచాయతీలు, కొందుర్గు మండలంలో 22 గ్రామ పంచాయతీలు, చౌదరిగూడ మండలంలో 24 గ్రామ పంచాయతీలు, కొత్తూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు, నందిగామ మండలంలో 20 గ్రామ పంచాయతీలు, ఫరూఖ్‌నగర్ మండలంలో 47 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇలా చూస్తే మొత్తం నియోజకవర్గంలో 165 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా పట్టణ, మండల కేంద్రాలకు ప్రభుత్వ అనుమతితో పరిమితం కావాల్సిన మద్యం గ్రామాల్లో ఏరులై పారుతుంది. ప్రతీ గ్రామంలో కనీసం పదికి తగ్గకుండా చిన్నా, పెద్దా బెల్టు షాపులు ఉండడం సర్వసాధారణంగా మారింది. ఈ లెక్కల ప్రకారం నియోజకవర్గంలో అనధికారికంగా నడుస్తున్న బెల్టు షాపుల సంఖ్య వెయ్యికి పైగానే ఉంటుందని స్పష్టమవుతుంది.

గ్రామాల్లో అందుబాటులో మద్యం ఉండటం, బెల్టు షాపు నిర్వాహకులు తెలిసిన వారు కావడంతో మద్యం అరువుకు లభించడం పరిపాటే. బెల్టు షాపుల నిర్వాహకులు కూడా దొరికిందే ఛాన్స్ అంటూ అధిక ధరలకు లిక్కర్‌ను విక్రయిస్తూ యువతను మద్యానికి బానిసను చేస్తున్నారు. గ్రామాల్లో పొద్దున లేచింది మొదలు.. అక్కడకక్కడ మద్యం తాగి తూలుతున్న వారు కనిపిస్తూ ఉంటారు. మద్యం మత్తులో ఎదురుపడిన వారితో గొడవలకు వెళ్లడం, ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురికావడం, డబ్బు కోసం దొంగతనాలు చేయడం అలవాటు చేసుకుంటూ బంగారు భవిష్యత్తును దూరం చేసుకుంటున్న వారు లేకపోలేదు. విచ్చలవిడిగా మద్యం సేవించి అనారోగ్యానికి గురై మృతి చెందిన వారు ఉన్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు అనధికారిక బెల్టు షాపులను నిర్మూలించడంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో సర్పంచులు పదవీ కాలంలో ఉన్నప్పుడు గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహణ చూసి కొంత మేర సమయపాలన పాటించాలని ఆంక్షలు విధించిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పుడు ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో బెల్టు షాపుల నిర్వాహకుల తీరు ఆడిందే ఆటగా కొనసాగుతుంది. వైన్ షాపుల యజమానులు అందించే నెలవారీ ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డ ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపులను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల విమర్శలకు అనుగుణంగానే గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులను కనీసం తనిఖీ చేయకుండా కాలం వెల్లదీస్తున్న ఎక్సైజ్ అధికారుల తీరు కనబడుతుంది. షాద్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న ఈ తతంగంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా పెడితే మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# స్పీడ్ క్యూబింగ్‌లో

## క్యాంస పథకం అందుకున్న చైత్ర

● ఎస్ఎఫ్ఎ రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లో చైత్రను అభినందించిన శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ యాజమాన్యం




తాండూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23)ః హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఎస్ఎఫ్ఎ సంస్థ నిర్వహించిన రూబిక్స్ క్యూబ్ రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లో పాల్గొని మూడవ స్థానాన్ని సాధించిన తాండూర్ విద్యార్థిని కందుకూరి చైత్ర. తాండూరు పట్టణానికి చెందిన బీసి నేత కందుకూరి రాజ్ కుమార్ వాణి కుమార్తె కందుకూరి చైత్ర తాండూర్ పట్టణంలోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుందన్నారు. ప్రతి ఏటా ఎస్ఎఫ్ఎ సంస్థ నిర్వహించే క్రీడా పోటీల్లో భాగంగా ఈ ఏడాది కూడా హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఛాంపియన్ షిప్ 24 పేరుతో 6వ వార్షికోత్సవంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తుంది. అందులో భాగంగారూబిక్స్ క్యూబ్ పోటీల్లో పాల్గొని (3★3) అండర్ 14 బాలికల విభాగంలో పాల్గొని కేవలం 41 సెకండ్లలో పూర్తి చేసి కాంస్య పథకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ కు చెందిన ప్రముఖులతోపాటు శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ యాజమాన్యం అభినందించారు.

## అటవీ, రెవెన్యూ భూ సమస్యలను

# సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23)ః అటవీ మరియు రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. బుధవారము సమావేశము హాలు నందు ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ... అటవీ మరియు రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అటవీ భూములు , రెవెన్యూ భూములకు సంబంధించి అధికారులు జాయింట్ తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మండలాల వారిగా అస్సైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేయాలనీ, పూర్తి స్తాయిలో తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , ఎ డి సర్వే ల్యాండ్ అధికారి రాంరెడ్డి , ఆర్ డి ఓ వాసుచంద్ర ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గీతాంజలి కాలేజీలో గ్రూప్ -1 అభ్యర్థుల పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతం

## సీసీ కెమెరాల నిర్వహణపై ఆరా తీసిన కలెక్టర్



కళాశాల ప్రాంగణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 23)ః కీసర మండలంలోని చీర్యాలలో గల గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్ -1 పరీక్ష నిర్వహాణను బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా, సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష గదులలో పరీక్షల నిర్వహాణను పరిశీలించారు. ఈ పర్యటనలో కాలేజీ ప్రిన్సిపల్ సూసర్ల ఉదయ కుమార్, ఎగ్జామ్స్ కంట్రోలర్ దేవయ్య, కీసర ఎంఆర్ఓ అశోక్ కుమార్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ మెరుగైన చికిత్స అందించాలి: శ్రీకాంత్



కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్23) : 108 అంబులెన్స్ మెరుగైన చికిత్సలు అందించాలి అని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. కేశంపేట్ మండలం 108 అంబులెన్స్‌ను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ బుధవారం తనిఖీలు నిర్వహించారు .108 అంబులెన్స్‌లో ఉన్న అత్యవసర పరికరాలను మందులను రికార్డులను పరిశీలించారు, అన్ని పరికరాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నావని సిబ్బందిని అభినందించారు. వారు మాట్లాడుతూ... పేషెంట్లకు అత్యవసర సమయంలో మెరుగైన ప్రథమ చికిత్స చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ రాజబాబు ఈఎంటి రామచంద్రయ్య పైలట్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థికి చేయూత.....



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 22)ః

మణికొండ రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని ఎస్ఆర్ డిజి స్కూల్‌లో 10 వ తరగతి చదువుతున్న పేద విద్యార్థి వందనం సంతోష్ స్కూల్ ఫీజును 25000 వేల రూపాయలు స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బలనాగయ్య, శాంతమ్మలకు ముగ్గురు ఆడపిల్లలు, కొడుకు సంతోషం కావడంతో స్కూల్‌ఫీజు కట్టలేని పరిస్థితులలో ఎమ్ఆర్ఎఫ్ ద్వారా సహాయం చే శామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, కృపాకర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డితో పాటు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి

## -అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి - బసుసల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డెక్కిన విద్యార్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23) :విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బస్సుల సమస్యల పరిష్కరించాలని రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలలు, పాఠశాలల సమయంలో బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులు విన్నవించారు. డివిజన్‌లో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. సాయంత్రం వేళలో చేవెళ్ల బస్టాండ్‌లో విద్యార్థులతో నిండిపోతుందని, బస్సులో విద్యార్థులు వెలాడుతూ ప్రయాణాలు చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అరకొర బస్సులతో ప్రయాణం సాగిస్తున్న విద్యార్థులకు ఏమైన ప్రమాదం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బేగరి తేజ, సాయి గణేష్, చరణ్‌గౌడ్, చందు, సమీర్, నవీన్, సందీప్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): కడ్తాల్ మండలం గానుగుమర్లతాండ గ్రామపంచాయతికి చెందిన ఆంగోత్ చందునాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక నాయకులు , మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి గాన్గుమర్లతాండకు చేరుకొని చందునాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనునాయక్, మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్, బీమాన్ నాయక్, నాయకులు గోప్య, కిషన్ నాయక్, మోతిలాల్, సక్రు, పాండు నాయక్, శంకర్ నాయక్, రాజు, హరియా, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

## చైర్ పర్సన్ బరిగెల హేమలతరాజు గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు23): అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్దే ద్యేయంగా నిరంతరం కృషి చేస్తామని చైర్ పర్సన్ బరిగెల హేమలతరాజు గౌడ్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాలికల పాఠశాలను , ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హేమలతరాజు గౌడ్ మాట్లాడుతూ...పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.పాఠశాల సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకువస్తే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం విద్యార్థులను మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజమోని రాజుముదిరాజ్, నాయకులు జపాల సుధాకర్, బాలరాజ్, రవి, పాశం నవీన్, రకూరి రవి, రూపచారి, ప్రశాంత్, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5 న ధర్నా చౌక్‌లో ఆటో డ్రైవర్ల మహాధర్నా...




- ఆటో డ్రైవర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గం
- ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే పోరాటాలను ఉధృతం చేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుకై నవంబర్ 5 న ధర్నా చౌక్ లో మహా ధర్నా
- తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల యూనియన్ జేఏసీ నేతల హెచ్చరిక

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గమని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు మండిపడ్డారు. గత 11 సంవత్సరాలుగా ఆటో మీటర్ చార్జీలు పెరగక, ఇంధన, నిత్యావసర వస్తువుల ధరల 100 శాతం పెరుగుదలతో ఆటో డ్రైవర్లు బతుకులు గడవక దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి. వెంకటేశం, ఎండి. ఒమర్ ఖాన్, సిహెచ్. జంగయ్య (ఏఐటీయూసీ), వి. మారయ్య (బి.ఆర్.టి.యు ), వి. ప్రవీణ్ (టియుసిఐ) పి. శ్రీకాంత్ (సి.ఐ.టి.యు) ఏ. సత్తి రెడ్డి (టిఏడిఎస్). జి. శ్రీనివాస్ (జియుటిఎస్), ఎం.ఏ. సలీమ్ (యు.టి.ఏ.డి.డబ్ల్యూ,ఏ), రఫాత్ బేగ్ (ఆటో ఓనర్స్ అసోసియేషన్) మాట్లాడారు. ఈ సందర్భంగా నవంబర్ 5 న జరిగే ఆటో జేఏసీ "చలో హైదరాబాద్' మహా ధర్నా గోడ పత్రికను వారు విడుదల చేసారు. అనంతరం బి. వెంకటేశం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్నా ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపడంలేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకుండా అన్యాయానికి గురిచేసిందని, నేడు ఆటో డ్రైవర్ల భవిష్యత్తు అంధకారంలో పడిపోయిందని అన్నారు. ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, మహాలక్ష్మి పథకంతో జీవనోపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం, ఆటో, రవాణారంగా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు వంటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం వేలాదిమంది ఆటో డ్రైవర్లతో 2024 నవంబర్ 5 న "చలో హైదరాబాద్' మహా ధర్నాను ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సౌజన్యకు ఘన సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూష్ (అక్టోబర్ 23): ఆమనగల్లు మున్సిపాలిటి నవచైతన్య కాలనికి చెందిన నాగిళ్ళ ఆనంద్ సతీమణి సౌజన్య ఇటీవల వెలువడిన డిఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. ఈమేరకు బుధవారం కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం సాదించాలనే పట్టుదలతో చదివి, భర్త సహకారంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సౌజన్య, ఆనంద్ దంపతులను కాలనీవాసులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జంతుక జానయ్య, వస్పుల మల్లేష్, జంతుక బాలరాజ్, జంతుక యాదయ్య, వస్పుల శ్రీశైలం, జంతుక బాలరామ్,జంతుక కృష్ణ, జంతుక మహేష్, జంతుక కిరణ్, వస్పుల శేఖర్, గోరటి శ్రీను, జంతుక చిన్న, వస్పుల మహేష్, గద్ద రాఘవేందర్, జంతుక కుమార్, సిరిగిరి జంగయ్య, గోరటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడలో ఏబివి ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం విజయవంతం



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో బుధవారం షాద్‌నగర్ ఏబివి ఆసుపత్రి వారి సహకారంతో వెంకమ్మగూడ కాంగ్రెస్ సీనియర్ నేత గుండాల సాములయ్య, తాజా మాజీ సర్పంచ్ రజనీతవీరేందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో ఆసుపత్రి వైద్యులు వివిధ జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సాములయ్య, రజనీత వీరేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన ఏబివి ఆసుపత్రివారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకమ్మగూడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మధుగౌడ్, మాజీ వార్డు సభ్యులు చిర్ర నర్సిములు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను వెంటనే తొలగించాలి..

శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 23) : శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ లో గల తమ ప్లాట్ల చుట్టూ అనుమతి లేకుండా నిర్మించిన ప్రహరీ గోడను వెంటనే తొలగించాలని ప్లాట్ల యజమానులు బుధవారం రోజున మున్సిపల్ కార్యా లయంలో ఫిర్యాదు చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ 1990 సంవత్సరంలో బుల్కాపూర్ లోని సర్వేనెంబర్ 80, 81, 85లలో అప్పటి గ్రామ పంచాయతీ లేఔట్ లోని ప్లాట్లను తాము కొనుగోలు చేశామని తెలిపారు. అప్పటి రెవెన్యూ రికార్డుల్లో ఆ భూమి ప్లాట్లుగా నమోదు చేయకపోవడంతో, అమ్మిన వ్యక్తులు తిరిగి మరల పాసుపుస్తకాలు పొంది, ఆ భూమిని తిరిగి వేరే వారికి అమ్మివేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి భూమిని కొన్న వ్యక్తులు తమ ఫ్లాట్ చుట్టూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని, ఈ విషయంపై దాము అధికారులకు ఫిర్యాదు కూడా చేశామని అన్నారు. ఫిర్యాదు చేసిన తర్వాత కూడా మున్సిపల్ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకొని, అనుమతులు లేకుండా కట్టిన ప్రహరీ గోడను వెంటనే తొలగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, వీరేందర్, రంగస్వామి, సత్యనారాయణ, నాగభూషణ చారి, నరసయ్య, వెంకటేశులు పాల్గొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసును వివరణ కోరగా, బుల్కాపూర్ లోని ఫిర్యాదులు చేసిన సర్వే నెంబర్లలో అప్పటి గ్రామ పంచాయతీలో ప్లాట్లుగా రికార్డు లేదని, మున్సిపల్ రికార్డుల ప్రకా రం అట్టి లేఔట్ కు అనుమతి లేదని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆ భూమి ఇంకా లేఔట్ గా మారలేదని, అది తమ పరిధి కాదని తెలిపారు. తమకు ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందిన తాము వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అధికారులు అవమానిస్తున్నారు..!

- ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు ఫోన్లు ఎత్తడం లేదు
- చర్యలు లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా
- సీఎస్ కు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఫిర్యాదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 23) : పలు శాఖలకు చెందిన అధికారులు కొందరు ఉద్దేశ్యపూర్వకంగా తన ఫోన్‌లను ఎత్తడం లేదని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు , షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆవేదన వ్యక్తం చే స్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబందించిన ఫిర్యాదు ప్రతులను స్థానిక విలేకరులకు ఆయన అందించారు. షాద్‌నగర్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఇరిగేషన్, విద్యుత్, ఆర్‌అండ్‌బి అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి జవాబు ఇవ్వకుండా మాజీ ప్రజాప్రతినిధినైనా తనను అవమానపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధ్యతగా మెలగాల్సిన అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియమావళిని ఉల్లంఘించి తనను అవమానపర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర మట్టానికి ఎత్తైన ప్రాంతంలో షాద్‌నగర్ నియోజకవర్గం ఉండడంతో వర్షాధారంపై ఆధారపడి ఇక్కడి ప్రజల జీవన గమనం ఉంటుందన్నారు. అలాంటి షాద్‌నగర్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, పాటు కాల్వలు కబ్జాలకు గురవుతుంటే ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు మౌనం పాటిస్తున్నాయని పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలింగారెడ్డిగూడ గ్రామ సమీపంలో నరసింహ్మ మూర్తి అనే వ్యక్తి కల్వర్టుకు అడ్డంగా గోడ కట్టి కానుగుల కుంట నీటిని అడ్డుకోవడంపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి వాస్తవాలకు విరుద్ధంగా నివేదికలు అందించారని పేర్కొన్నారు. అంతే కాకుండా అక్రమంగా కల్వర్టుకు అడ్డంగా కానుగుల కుంట నీటిని రాకుండా గోడ కట్టిన నరసింహ్మ మూర్తికి వెసులుబాటు కల్పిస్తూ వరదనీటిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించే ఆర్‌అండ్‌బీ స్థలంలో కాలువ తీసి విడుదల చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటు మండలంలోని ఎలికట్ట గ్రామ శివారులో లాడోని చెరువు నుండి వాగు ప్రవహిస్తూ ఫరూఖ్‌నగర్ మండలంలోని బొబ్బిలి చెరువు, నందిగామ, కొత్తూరు మండలాల మీదుగా ఆ నీరు హిమాయత్‌సాగర్‌కు చేరుకుంటుందని తెలిపారు. అయితే ఎలికట్ట గ్రామ శివారులో వాగులో అడ్డంగా ఇరిగేషన్, విద్యుత్ శాఖ అనుమతి లేకుండా కొందరు స్తంభాలు పాతి విద్యుత్ లైన్‌ను వేశారని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాలంలో వాగు ప్రవాహానికి ఆ స్తంభాలు పూర్తిగా నేలమట్టమయ్యాయని, తిరిగి మళ్లీ ఆ స్తంభాలను యధావిధిగా పాతుతుండగా స్థానిక రైతులు తనకు సమాచారం అందించారని, వెంటనే అక్కడికి చేరుకొని స్తంభాలు పాతకుండా అడ్డుకొని, ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి వారి అనుమతి తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ విషయమై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్యాంసుందర్ రెడ్డికి సమాచారం అందించగా అతను తాత్కాళికంగా ఆ పనులను నిలిపివేశారని తెలిపారు. అదేరోజు రాత్రికి రాత్రి బఫర్ జోన్‌లో తిరిగి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైన్‌ను వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఏం జరిగిందో తెలుసుకునేందుకు రోజుల తరబడి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్లు చేస్తుంటే వారు ఎత్తకుండా తనను మానసికంగా అవమానపరచారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను అవమానించిన ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ఆయన హెచ్చరించారు.

## బీజేఎంసీలో రెచ్చిపోతున్న దోపిడీ దొంగలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో దోపిడీ దొంగలు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవేపై ఉన్న శ్రీ బాలాజీ బైక్ మెకానిక్ షాపు యజమాని తమ అవసరాలకు తీసుకువచ్చిన రూ.1.25 లక్షల నగదును అపరిహరించారు. ఇవే కాకుండా రెండు రోజుల క్రితం గంధంగూడలోని విఘ్నేశ్వర కాలనీలో ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారు. ఇలా ప్రతి రోజు ఏదో ఓ ప్రాంతంలో దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దొంగతనాలను అరికట్టాలంటే పోలీసులు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు తాజా మాజీ జడ్‌పిటిసి పరామర్శ – ఆర్థిక సహాయం







మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23): మాడ్గుల మండలం పకీరతాండ గ్రామపంచాయతికి చెందిన కొడావత్ నేజీ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం తెల్ల వారుజామున మృతి చెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి నేజీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను ఓదార్చి 3వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా ఇటివలే మృతిచెందిన మేకలబావితాండకు చెందిన రామావత్ శంకర్‌నాయక్ కుటుంబాన్ని జి.పి.ఆర్ పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత సమయంలో మాజీ జడ్‌పిటిసి వెంట కాంగ్రెస్ నాయకులు చందునాయక్, శ్రీనుబావోజీ, కొడావత్ ధన్‌సింగ్, వద్యా శ్రీనునాయక్, ఆయా తాండాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## హైడ్రా పేరుతో నష్టపోతున్న బాధితుల గోడు రోజురోజుకు వర్ణనాతీతంగా మారుతుంది




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 23) : హైడ్రా పేరుతో నష్టపోతున్న బాధితుల గోడు రోజురోజుకు వర్ణనాతీతంగా మారుతుంది. ఇంత కాలం సొంతింట్లో ఉన్నామని.. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంతోషంగా ఉన్న ప్రజలకు హైడ్రా కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఇంత కాలం ప్రశాంతంగా ఉన్న తమ జీవితాలలోకి హైడ్రా పేరుతో కొత్త సమస్యను ప్రభుత్వం తీసుకురావడం భావ్యం కాదంటూ ప్రజలు రోడ్లెక్కారు. నిర్మాణాలు చేపట్టిన సమయంలో ఎలాంటి అడ్డు చెప్పకుండా తీరా ఇళ్లల్లోకి వచ్చి నివసిస్తున్న క్రమంలో హైడ్రాను ప్రభుత్వం ఇప్పుడు ఏర్పాటు చేసి బఫర్ జోన్‌లో నిర్మాణాలు ఉన్నాయంటూ కొత్త వితండ వాదం చేయడం ఏంటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి, లోన్లు తీసుకొని, స్థిర, చర ఆస్తులను అమ్ముకొని సామాన్యుడు నిర్మించిన నిర్మాణాలపై ప్రభుత్వం మూసీ సుంద రీకరణ పేరుతో కొత్త నాటకానికి తెర లేపడం బాధకరమన్నారు. సామాన్య జీవితం అనుభవించే తమకు ఇలాంటి సమస్య ఎదురవుతుందని ఎన్నడూ అనుకోలేదని ఆవేదన చెందారు. ప్రభుత్వం తీరు మార్చుకొని సామాన్య ప్రజల మీద కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ప్రజలు హితువు పలుకుతున్నారు.

**మూసీ ముంచకపోయినా.. కాంగ్రెస్ ప్రభుత్వం ముంచుతుంది.. – బాధితురాలు**

నగరంలో మా బ్రతుకులు మూసీ ముంచకపోయినా.. సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ముంచుతుందని మూసీ నది బాధితులు ఆవేదన చెందారు. తమ సొంత ఊరిలో వ్యవసాయ భూమిని అమ్మి మరీ డౌన్ పేమెంట్ కట్టామని, తమ జీవితాంతం కష్టపడి రూపాయి రూపాయి పోగు చేసి కోట్ల రూపాయలు పెట్టి ఇండ్లు కొనుక్కుంటే నేడు అవి అక్రమ నిర్మాణాలు అని మూసీ సుందరీకరణ పేరుతో తమ ఇళ్లను కూల్చడం ఎంత వరకు సబబు. బ్యాంకు ఈఎంఐలను ఎలా కట్టాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



**దేశ రక్షణ కోసం పోరాడి.. ఇప్పుడు ప్రభుత్వంతో పోరాటం.. – మాజీ సైనికుడు**

దేశ రక్షణకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సరిహద్దుల్లో శత్రువులతో పోరాడిన వాళ్లం. నేడు సొంత దేశంలోనే తమ ఇళ్లను కాపాడుకోవడానికి పోరాడాల్సిన దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కావాల్సి వస్తుంది.

### స్థిర, చర ఆస్తులు అమ్ముకొని నిర్మాణాలు – బాధితుడు

ఎవరికైనా హైదరాబాద్‌లో సొం తంగా ఇళ్లు కలిగి ఉండాలనే కల ఉంటుంది. ఆ కలను సాకారం చేసుకునేందుకు తన జీవితాంతం పోరాడుతాం. అవసరమైతే సొంతూరిలో ఉన్న స్థిర, చర ఆస్తులను సైతం తెగనమ్మి హైదరా బాద్‌లో ఇళ్లను కొనుగోలు చేశాం. ఈ క్రమంలో ప్రభుత్వ ఇలా కూల్చివేస్తే అటు సొంతూరికి కాకుండా, ఇటు నగరానికి కాకుండా పోతాం. ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలి.

### బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టొద్దని ముందే చెప్పాల్సింది

– ముక్కగాల్ల రోహిత్ రాజ్, సామాజిక కార్యకర్త

బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టవద్దని ముందే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లయితే తామంతా కోట్ల రూపాయలు వెచ్చించి ఎందుకు ఈ ప్రాంతంలో ఇళ్లను కొనుగోలు చేస్తామని, మూసీ బాధితుల తరపున తమ పోరాటాన్ని కొనసాగిస్తాం.

# డెంగ్యూతో తీవ్రంగా దెబ్బతిన్న ఊపిరితిత్తులకు, కామినేనిలో ఎక్మో చికిత్స

హైదరాబాద్, మేజర్ న్యూస్: డెంగ్యూ వల్ల రకరకాల సమస్యలు వస్తుంటాయి. కానీ, డెంగ్యూ కూడా ప్రాణాంతంగా మారుతుందని తాజాగా తెలుస్తోంది. 51 సంవత్సరాల వయసున్న ఓ వ్యాపారికి డెంగ్యూ కారణంగా ఊపిరితిత్తులు బాగా దెబ్బతిన్నాయి. ఆక్సిజన్ శాచ్యురేషన్ బాగా పడిపోవడంతో రోగిని ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తీసుకొచ్చారు. అత్యాధునికమైన ఎక్మో సాయంతో ఆరు రోజుల పాటు చికిత్స చేయగా.. రోగి వెంటనే కోలుకున్నారు. కేసు వివరాలను కామినేని ఆస్పత్రికి చెందిన క్రిటికల్ కేర్ మెడిసిన్ కన్సల్టెంట్స్ డాక్టర్ కె. వెంకటరమణ, డాక్టర్ శృంగల దేవిజన్ తెలిపారు. ఆ వ్యాపారి నాచారం ప్రాంతంలో నివసిస్తారు. డెంగ్యూ కారణంగా ఆయనకు ఆక్సిజన్ శాచ్యురేషన్ బాగా పడిపోవడం, డెంగ్యూ తీవ్రత పెరగడంతో మెరుగైన వైద్యం కోసం ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆ రోగిని పరిశీలించి, కుటుంబసభ్యులను సంప్రదించి వెంటనే ఎక్మో అమర్చి చికిత్స ప్రారంభించాం. ఆరు రోజుల తర్వాత.. అతడి ఊపిరితిత్తులు విశ్రాంతి ఫలితంగా కోలుకున్నాయి. దాంతో వెంటిలేటర్ మీద ఒక రోజు ఉంచి, తర్వాత అది కూడా తీసేశాం. తొమ్మిదో రోజున అన్నీ బాగుండడంతో డిశ్చార్జి చేశాం. సాధారణంగా డెంగ్యూలో ఊపిరితిత్తులు ఇంతలా దెబ్బతినవు. కానీ, కొన్నిసార్లు మన సొంత రోగనిరోధక వ్యవస్థ మన శరీర అవయవాలపైనే దాడి చేస్తుంది. ఇతడి విషయంలో సరిగ్గా అదే జరిగింది. రోగ నిరోధక వ్యవస్థ ఊపిరితిత్తులపై దాడిచేయడంతో అవి తీవ్రంగా దెబ్బతిన్నాయి. చాలామంది ఎక్మో చికిత్స అంటే దాదాపుగా ఆశలు వదిలేసుకున్నట్లే అనుకుంటారు.